నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సూర్యాపేట

సోమవారం 6 నవంబర్ 2023
MONDAY, NOVEMBER 6, 2023 | SURYAPET | పేజీలు PAGES : 12



బీజేపీ నాయకుడు శేషగాని నరేశ్‌గౌడ్‌తోపాటు ఆయన అనుచరులకు గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

## అభివృద్ధి నిరోధకులకు ఓటుతో బుద్ధి చెప్పాలి

- బీఆర్ఎస్‌కు వేసిన ఓటుతో అభివృద్ధిని కండ్ల చూస్తున్నం..
- పదేండ్లుగా ప్రశాంత పాలనతో ఐక్యతను పెంచుకుంటున్నం
- ద్రోహులంతా ఏకమై రాక్షస రాజకీయాలకు పాల్పడుతుండ్రు
- విపక్షాల కుట్రలను తిప్పికొట్టాలి
- ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వమే శ్రీరామ రక్ష
- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి
- సూర్యాపేటలో బీజేపీ, కాంగ్రెస్ నుంచి పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరికలు

8లో..

‘తొమ్మిదిన్నరేండ్లుగా జరుగుతున్న అభివృద్ధిని కండ్లారా చూస్తున్నాం.. సీఎం కేసీఆర్ పాలనలో జరిగిన మార్పు ప్రతి ఒక్కరికీ తెలుసు.. అభివృద్ధి, ప్రజాదరణను చూసి తట్టుకోలేక కొందరు రాక్షస రాజకీయాలకు పాల్పడుతున్నారు.. విపక్షాల కుట్రలను తిప్పి కొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలి. ఓటుతో బుద్ధి చెప్పాలి’ అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పిలుపునిచ్చారు. సూర్యాపేటలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు, జై గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శేషగాని నరేశ్‌గౌడ్ తన అనుచరులు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అలాగే చివ్వెంల మండలానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ నుంచి 250 మంది గులాబీ కండువా కప్పుకొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సమైక్య పాలనలో ఆగమైన సూర్యాపేటను ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో జిల్లా కేంద్రంగా మార్చుకొని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుంటున్నామని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీపై ప్రజలకు పూర్తి విశ్వాసం ఉందని, ఎవరెన్ని కుట్రలు పన్నినా అభివృద్ధికే ప్రజలు పట్టం కడతారని చెప్పారు.

*– సూర్యాపేట టౌన్, నవంబర్ 5*



## చేపలే చేపలు

**స్వరాష్ట్రంలో పెరిగిన మత్స్య సంపద**

మిషన్ కాకతీయ ఫలితంగా చెరువుల్లో పుష్కలంగా నీరు



- ఏటా ఉచితంగా చేప పిల్లలు విడుదల చేస్తున్న ప్రభుత్వం
- సబ్సిడీపై వాహనాలు, బోట్లు, వలలు అందజేత
- సూర్యాపేట జిల్లాలో 578 చెరువుల్లో చేపల పెంపకం
- 15,847 మంది మత్స్యకారులకు ఉపాధి
- ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేసే స్థాయికి చేపల ఉత్పత్తి
- ఆర్థిక పురోభివృద్ధి సాధిస్తున్న మత్స్యకారులు

4లో..

**తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత వృత్తిదారుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టింది.** మత్స్యకారులకు జీవనోపాధి కల్పించేందుకు నీలి విప్లవానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా మిషన్ కాకతీయ పథకం ద్వారా చెరువుల్లో పూడిక తీసింది. ఎక్కడికక్కడ చెక్‌డ్యామ్‌లు నిర్మించింది. దాంతో జలవనరులు పెరిగి చేపల పెంపకానికి అడుగులు పడ్డాయి. 2016 సంవత్సరం నుంచి మత్స్యకారులకు ఉచితంగా చేప పిల్లలు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించి ఏటా చెరువులు, జలాశయాల్లో విడుదల చేస్తున్నది. సూర్యాపేట జిల్లాలో 848 చెరువులు ఉండగా 578 చెరువుల్లో ప్రతి సంవత్సరం 243.81 లక్షల చేప పిల్లలను పోస్తున్నది. 140కి పైగా మత్స్య సహకార సంఘాల ద్వారా 15,847 మంది మత్స్యకారులు ఉపాధి పొందుతున్నారు. ఏటా 520 మెట్రిక్ టన్నుల చేపల ఉత్పత్తి జరుగుతుండగా స్థానికంగా విక్రయించడమే కాకుండా హైదరాబాద్ తదితర ప్రాంతాలకు సరఫరా చేస్తున్నారు. రాష్ట్ర సర్కారు మత్స్యకారులకు సబ్సిడీపై వాహనాలు, వలలు, బోట్లు అందించడంతోపాటు బీమా సౌకర్యం కల్పించడంతో వారి జీవితాల్లో వెలుగులు నిండాయి.

*– తిరుమలగిరి, నవంబర్ 5*

## అభివృద్ధిని చూసి ఓటేయండి

- సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం
- కాళేశ్వరం జలాలతో తుంగతుర్తి సస్యశ్యామలం
- బీఆర్ఎస్ తుంగతుర్తి అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిశోర్



అర్వపల్లి : వేల్పుచర్ల రోడ్‌షోలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ తుంగతుర్తి అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిశోర్

6లో..

## గిరిజన బాంధవుడు సీఎం కేసీఆర్

- 25 ఏండ్లలో జరుగని అభివృద్ధిని నాలుగేండ్లలోనే చేసి చూపించాం
- బంజారా భవన్, గిరిజనుల పాఠశాల ఏర్పాటు ఘనత బీఆర్ఎస్‌దే..
- ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్యే సైదిరెడ్డి



హుజూర్‌నగర్ : గిరిజనుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, పక్కన ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్

2లో..

## జిల్లాలో మరో 33 పోలింగ్ కేంద్రాలు

3లో..

- 1168 నుంచి 1201కు చేరిన కేంద్రాల సంఖ్య
- నాలుగు నియోజక వర్గాల పరిధిలో ఓటర్లు 9,63,377 మంది

సార్వత్రిక ఎన్నికలో ఓటు హక్కు వినియోగించుకునే పోలింగ్ కేంద్రాల సంఖ్యను ఎన్నికల సంఘం పెంచింది. ప్రతి వెయ్యి ఓటర్లకు ఒక చోట ఓటు హక్కు వినియోగించుకునే విధంగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. 2018 ఎన్నికల సమయంలో జిల్లాలో 1168 పోలింగ్ కేంద్రాలు ఉండగా దానిని 1201కు పెంచింది. నాలుగు నియోజకవర్గాల పరిధిలో 9,63,377 మంది ఓటర్లు ఉండగా పోలింగ్ కేంద్రాల్లో అందుకనుగుణంగా మౌలిక వసతులు కల్పించనున్నారు.

*– సూర్యాపేట, నవంబర్ 5*